APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 112 | పేజీలు : 04 వెల రూ. 2/- | బుధవారం 17-06-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 112 | PAGES : 04 PRICE : 2 | WEDNESDAY 17 JUNE 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## పేద దేశాలకు అమెరికాలో నో ఎంట్రీ

- వలసదారులపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- అమెరికాలోని అక్రమ వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం తన చర్యలను మరింత తీవ్రతరం చేసింది.



అమెరికాలోని అక్రమ వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం తన చర్యలను మరింత తీవ్రతరం చేసింది. దేశ భద్రత, ఆర్థిక ప్రయోజనాలే ధ్యేయంగా ఇప్పటికే వేల సంఖ్యలో మిగతా 2లో

## ఇరాన్ అణుబాంబును అడ్డుకుంటాం

- ఇరాన్ డీల్‌ను తిరస్కరించిన ఇజ్రాయెల్
- ఒప్పందాలతో తమకు సంబంధం లేదని స్పష్టీకరణ
- లెబనాన్ నుంచి సైన్యం కదలదన్న ఇజ్రాయెల్
- సరిహద్దుల్లో కొనసాగుతున్న భీకర దాడులు



అమెరికా, ఇరాన్ దేశాల మధ్య కుదిరిన చారిత్రాత్మక దౌత్యపరమైన శాంతి ఒప్పందంపై ఇజ్రాయెల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణాన్ని మిగతా 2లో

## జాబ్స్ కాదు.. ఏఐతో ఇంకా చాలా పోవచ్చు: సత్య నాదెళ్ల

- కృత్రిమ మేధ (ఏఐ) మనుషుల ఉద్యోగాలను తినేస్తుందనే భయాలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీస్తున్నాయి. అయితే మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



కృత్రిమ మేధ (ఏఐ) మనుషుల ఉద్యోగాలను తినేస్తుందనే భయాలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారితీస్తున్నాయి. అయితే మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏఐ వల్ల సృష్టించే విలువ, సంపద, జ్ఞానం అన్నీ కొద్ది కంపెనీల చేతుల్లోనే కేంద్రీకృతమైతే మిగతా 2లో

## పవన్ కల్యాణ్ ఎందుకు సైలెంట్ అయ్యారు?




- కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో సాధించింది ఏమీ లేదని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు.
- "రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. ఎమ్మెల్యేలే జనం ఇళ్లపైకి వెళ్లి దాడులు చేస్తున్నారు.
- ప్రజలను కాపాడాల్సిన పోలీసులు ప్రజల ప్రాణాలు తీస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో సాధించింది ఏమీ లేదని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. తాడేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు."రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు. మిగతా 2లో

## సింగపూర్ తర్వాత పెట్టుబడులకు ఏపీనే


# ఉత్తమ గమ్యస్థానం

**అవకాశాలకు నెలవు అమరావతి**

**సరికొత్త ఆలోచనలతో రావాలని సీఎం చంద్రబాబు ఆహ్వానం**

**సింగపూర్‌లో 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో ముఖ్యమంత్రి ప్రసంగం**

- సింగపూర్ పెవిలియన్, ఇన్నోవేటర్స్ అలే, గూగుల్ స్టాల్ సందర్శన
- సింగపూర్‌తో భారత్‌కు, ప్రత్యేకించి ఏపీకి మంచి సంబంధాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.
- సింగపూర్ నిర్మాత లీ క్వాన్ యూ అంటే తనకు చాలా అభిమానమని పేర్కొన్నారు.
- మూడు దశాబ్దాల క్రితం నుంచే సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నామని వివరించారు.
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్‌నే నిర్మించామని ప్రస్తావించారు.
- మంగళవారం సింగపూర్‌లో సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్-2026 బిజినెస్ రోడ్ షోకి సీఎం చంద్రబాబు హాజరయ్యారు.
- ఈ ఏడాది నవంబర్‌లో జరగనున్న పార్టనర్షిప్ సమ్మిట్ సన్నాహక సమావేశంగా సింగపూర్‌లో తొలి రోడ్ షోని సీఐఐ నిర్వహిస్తోంది.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత కొత్త రాజధాని నిర్మాణం కోసం సింగపూర్ మాస్టర్ ప్లాన్‌ని తయారు చేశామని తెలిపారు.
- ఏపీ రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని నగరాల అభివృద్ధి తదితర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.




సింగపూర్‌తో భారత్‌కు, ప్రత్యేకించి ఏపీకి మంచి సంబంధాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సింగపూర్ నిర్మాత లీ క్వాన్ యూ అంటే తనకు చాలా అభిమానమని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల క్రితం నుంచే సింగపూర్‌తో కలిసి పనిచేస్తున్నామని వివరించారు. మిగతా 2లో

## మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో డయేరియా 5వ స్థానంలో ఉంది



- రాష్ట్రంలోని 37.53 లక్షల మంది ఐదేళ్లలోపు చిన్నారులకు ఉచితంగా 2 ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రల పంపిణీ
- వర్షాకాల ప్రారంభాన్ని దృష్టిలో పెట్టుకుని జులై 31వ తేదీ వరకు 'స్టాప్ డయేరియా ' కార్యక్రమాలు జరగనున్నాయి.
- 'స్టాప్ డయేరియా' కార్యక్రమం కింద రాష్ట్రంలో ఐదేళ్లలోపు ఉన్న 37,53,850 మంది చిన్నారులకు ఉచితంగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ ట్యాబ్లెట్ల పంపిణీని ప్రారంభిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. మిగతా 2లో

## జూన్ 29న షైనింగ్ స్టార్స్,

# జులైలో మెగా పీటీఎం నిర్వహణ

**జులై మూడో వారంలో 'తల్లికి వందనం'..**

- బీసీలపై గొడ్డలి పార్టీ కక్షగట్టింది.. మంత్రి లోకేశ్ ధ్వజం
- వచ్చే నెలలో 'తల్లికి వందనం' పథకం అమలుకు చర్యలు
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలని మంత్రి లోకేష్ ఆదేశం
- వివిధ 'సెట్'లను సకాలంలో నిర్వహించాలని ఉన్నత విద్యాశాఖకు సూచన



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలపై గొడ్డలి పార్టీ కక్షగట్టిందని ధ్వజమెత్తారు. ఈరోజు(మంగళవారం) అమరావతి మిగతా 2లో

## రాహుల్ గాంధీకి రాజకీయ పరిణతి లేదు..



- కాంగ్రెస్‌పై డీఎంకే ఘాటు విమర్శలు
- మురసోలి పత్రికలో విమర్శలు
- ప్రతిపక్షాల ఐక్యతపై రాహుల్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా
- ఆయన వల్లే ఇండియా కూటమి దెబ్బతింటోందని వ్యాఖ్య

ఒకప్పుడు మిత్రపక్షంగా కలిసి నడిచిన కాంగ్రెస్‌పై డీఎంకే తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. మిగతా 2లో

## ఏదోరకంగా వైయస్సార్‌సీపీ ఓట్లు

# తొలగించేందుకు చంద్రబాబు కుట్ర

**'సర్'పై అత్యంత అప్రమత్తంగా ఉండాలి: వైఎస్ జగన్**

- ఈ నాలుగు వారాలు అత్యంత కీలకం
- నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు రోజూ సమీక్ష చేయాలి
- అధికార దుర్వినియోగంతో ఓట్లు తీసివేసేందుకు ప్రయత్నం
- ప్రతి బూత్‌కు 50 వైయస్సార్‌సీపీ ఓట్లు తీసేయాలని చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు
- నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు దీన్ని అడ్డుకోవాలి, ప్రతి ఓటునూ కాపాడుకోవాలి



పార్టీ సీనియర్ నాయకులతో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. 'సర్' జరుగుతున్న తీరు, అక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. మిగతా 2లో

## రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలి




- సీమ ప్రాజెక్టులపై చంద్రబాబు తీవ్ర నిర్లక్ష్యం
- అమరావతి కోసం రాయలసీమ భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నారు
- త్వరలోనే గ్రేటర్ రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టుల సందర్శన

గ్రేటర్ రాయలసీమ ప్రజల నీటి అవసరాలు గుర్తించి ఇప్పటికైనా రాయలసీమ లిఫ్ట ఇరిగేషన్ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని మిగతా 2లో

## విధానాలను విమర్శించండి..

# వ్యక్తులను కాదు

**కేంద్ర జలశక్తి మంత్రితో పవన్ భేటీ.. 'సూరత్ నమూనా'పై కీలక చర్చ!**

**మహిళల దుస్తులు, రూపంపై వ్యాఖ్యలు అవమానకరం**

**రాజకీయ విమర్శలు విధానాలపై మాత్రమే ఉండాలి**

- కూటమి నేతలు సంయమనంతో స్పందించాలని హితవు
- జనసేన 'జాయినింగ్స్ కమిటీ'ని ఏర్పాటు చేసిన పవన్ కల్యాణ్
- పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పవన్ కీలక నిర్ణయం
- 14 మంది సభ్యులతో 'జాయినింగ్స్ కమిటీ' ఏర్పాటు
- విద్యావంతులు, సామాజికవేత్తలు, తటస్థులను పార్టీలోకి ఆహ్వానించడమే లక్ష్యం
- సీఆర్ పాటిల్ తో పవన్ కల్యాణ్ భేటీ
- రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత తీరలేదని చెప్పిన పవన్
- నదీ జలాల స్వచ్ఛతపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచన

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. ఈరోజు ఆయన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలోని తాగునీటి ఎద్దడి, కలుషితమవుతున్న నదుల పరిరక్షణ, జల్ జీవన్ మిషన్ అమలు వంటి కీలక అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. మిగతా 2లో



## నాటి ప్రభుత్వ అండతోనే అమర్నాథ్ హంతకులకు త్వరగా బెయిల్; స్పెషల్ కోర్టు ద్వారా నిందితులకు శిక్ష పడేలా చేస్తాం




- బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం, చెరుకపల్లి మండలం, ఉప్పాలవారిపాలెం గ్రామంలో అమర్నాథ్ గౌడ్ 3వ వర్థంతి కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు
- మంత్రి అనగాని అమర్నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం, చెరుకపల్లి మండలం, ఉప్పాలవారిపాలెం గ్రామంలో మిగతా 2లో

# అభివృద్ధి పేరుతో భూదోపిడీ జరుగుతోంది

**– కార్పొరేట్ ప్రయోజనాలకే కేంద్ర ప్రభుత్వ విధానాలు: సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. లోకనాథం**

**– భూమి, ఉపాధి హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు ఉధృతం చేయాలి**

**– గ్రామాలను ఉద్యమాల కేంద్రాలుగా తీర్చిదిద్దాలని పిలుపు**

**– దేవనకొండలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం**

దేవనకొండ, జూన్ 16 (స్ఫూర్తి పత్రిక): దేశంలో అభివృద్ధి పేరుతో భారీ స్థాయిలో భూదోపిడీ జరుగుతోందని, ప్రధానంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు, మధ్యతరగతి ప్రజలే దాని భారాన్ని మోస్తున్నారని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. లోకనాథం విమర్శించారు. దేవనకొండ మండల కేంద్రంలోని సియల్ ఆర్సి భవన్‌లో మంగళవారం నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు బి. వీరశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లోకనాథం మాట్లాడుతూ, దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ ప్రజా వనరులను ప్రైవేటీకరిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, ఆహార ధాన్యాలు, విద్య, వైద్యం సామాన్య ప్రజలకు భారంగా మారాయని పేర్కొన్నారు. నిరుద్యోగం పెరుగుతున్నప్పటికీ దాని పరిష్కారానికి సరైన చర్యలు కనిపించడం లేదన్నారు.




### భూముల స్వాధీనంపై ఆందోళన

పారిశ్రామికీకరణ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, గనుల విస్తరణ పేర్లతో దేశవ్యాప్తంగా లక్షల ఎకరాల భూములను రైతులు, వ్యవసాయ కార్మికులు, గిరిజనుల నుంచి స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపించారు. భూమి కోల్పోయిన కుటుంబాలు జీవనాధారాన్ని కోల్పోయి వలస కార్మికులుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూముల స్వాధీనానికి వ్యతిరేకంగా గ్రామ స్థాయిలోనే ప్రజలు సంఘటితంగా పోరాడాలని, భూమి, ఉపాధి, జీవన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ప్రతిఘటన కమిటీలు ఏర్పాటు చేసి ప్రజల హక్కులను కాపాడాలని సూచించారు.

### ఉపాధి హక్కుల పరిరక్షణ అవసరం

గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న పథకాల అమలులో మార్పులు చేయడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, దళితులు, గిరిజనులు, మహిళలు, యువత ఐక్యంగా నిలబడి తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

### పోరాటాలే మార్గం

భూమి, ఉపాధి, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం ప్రజలు సంఘటిత పోరాటాలు నిర్మించాలని లోకనాథం పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను విస్తరించాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ నారాయణ, జిల్లా నాయకులు లింగన్న, నాగన్న, తిక్కన్న, బాలకృష్ణ, శ్రీరాములు, మండల కార్యదర్శులు బజ్జులు, శికామణి, శ్రీనివాసులు, కృష్ణ, మహబూబ్ బాషా, యూసుఫ్ బాషా, ఈరన్న, మధు, గోపాల్, నాగేంద్ర, దేవేంద్ర, రవితో పాటు ప్రజా సంఘాల నాయకులు అశోక్, మహేంద్ర, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి పత్రిక కథనానికి కలెక్టర్ స్పందన






**– భూ సమస్య పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కదలిక**

**– బాధిత రైతుకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశాలు**

**– రీ-సర్వే, రికార్డుల పరిశీలనకు ప్రత్యేక చర్యలు**

ఆలూరు, జూన్ 16 (స్ఫూర్తి పత్రిక): ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పోషిస్తున్న బాధ్యతకు మరో నిదర్శనంగా నిలిచే ఘటన ఆలూరులో చోటుచేసుకుంది. ఆలూరు మండలంలోని ముద్దనగిరి గ్రామానికి చెందిన రైతు భూ సమస్యపై స్ఫూర్తి దినపత్రిక జూన్ 9వ తేదీన ప్రచురించిన కథనానికి కర్నూలు జిల్లా కలెక్టర్ స్పందించి సమస్య పరిష్కారానికి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. కథనంలో ప్రస్తావించిన అంశాలను సీరియస్‌గా తీసుకున్న జిల్లా పరిపాలన యంత్రాంగం సంబంధిత భూమికి సంబంధించిన సర్వే నంబర్లు, ఎల్‌పీఎం వివరాలు, రీ-సర్వే రికార్డులు, ఆన్‌లైన్ అడంగళ్ నమోదులు, షేప్ ఫైల్ వివరాలు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి భూ రికార్డులను పరిశీలించినట్లు తెలిసింది. రైతు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను నిశితంగా పరిశీలించి వాస్తవ పరిస్థితులపై నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సమాచారం. భూమి హక్కులకు ఎటువంటి భంగం కలగకుండా సమస్యను చట్టబద్ధంగా పరిష్కరించాలని, రికార్డులలో ఉన్న లోపాలను గుర్తించి అవసరమైతే సవరణలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించినట్లు తెలిసింది. రైతుకు న్యాయం జరిగే విధంగా అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని కూడా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామంతో బాధిత రైతు కుటుంబంలో ఆశలు చిగురించగా, స్థానిక రైతులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు ఎన్నో కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో అధికారుల స్పందనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, స్ఫూర్తి దినపత్రిక ప్రచురించిన కథనంపై జిల్లా యంత్రాంగం స్పందించి చర్యలు ప్రారంభించడం మీడియా బాధ్యతాయుత పాత్రకు నిదర్శనమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.


12 JUN 2026
Joint Collector and Addl. Dist. Magistrate
12 JUN 2026
KURNOOL

ఆర్.సి.సి./ 257 /2026 తేది:09.06.2026.

అను: 09.06.2026

DRO & DD I&PR

26-1604
JC perusal

### "స్ఫూర్తి కథనం... కలెక్టర్ స్పందన... రైతుకు న్యాయం దిశగా కీలక ముందడుగు"

అంటూ ఈ పరిణామం ఆలూరు మండలంలో చర్చనీయాంశంగా మారింది. భూ సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారమై రైతుకు న్యాయం జరిగే వరకు చర్యలు కొనసాగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కరెంట్ టవర్ ప్రమాదంపై నిజాలు నిగ్గు తేల్చాలి.

**– కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకోం.**

**– బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి:**

**AICCTU జిల్లా నాయకుడు బోయ మునిస్వామి**

ఆలూరు రూరల్, జూన్ 16 (స్ఫూర్తి పత్రిక ): ఆలూరు మండలం మొలగవల్లి గ్రామ శివారులో కరెంట్ టవర్ నిర్మాణ పనుల్లో జరిగినట్లు ప్రచారం జరుగుతున్న ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని ూ×జఋఋఖ జిల్లా నాయకుడు బోయ మునిస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, ప్రమాదంలో వలస కార్మికులు మృతి చెందినట్లు, మరికొందరు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం వస్తోందని తెలిపారు. ఇలాంటి ఘటనలపై పూర్తి స్థాయి విచారణ జరిపి ప్రజల ముందుకు వాస్తవాలను తీసుకురావాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు ప్రమాదాలకు గురవడం బాధాకరమన్నారు. ఒకవేళ ప్రమాదం జరిగి ఉంటే బాధిత కుటుంబాలకు తక్షణ న్యాయం చేయడంతో పాటు, వారికి చట్టప్రకారం అందాల్సిన నష్టపరిహారం, సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదకర నిర్మాణ పనుల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండగా, భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా అది క్షమించరాని విషయమన్నారు. నిర్మాణ ప్రాంగణాల్లో సేఫ్టీ బెల్టులు, హెల్మెట్లు, రక్షణ పరికరాలు, అత్యవసర వైద్య సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. మొలగవల్లి ప్రాంతంలో కొనసాగుతున్న నిర్మాణ పనుల్లో వందలాది మంది కార్మికులు పనిచేస్తున్నందున వారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద ఘటనపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టి, ఒకవేళ నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బోయ మునిస్వామి కోరారు. "కార్మికుల ప్రాణాల కంటే ఏ ప్రాజెక్టు గొప్పది కాదు. ప్రమాదం జరిగి ఉంటే నిజాలు వెలుగులోకి రావాలి. బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలి. తప్పు చేసిన వారిపై చర్యలు తప్పనిసరిగా ఉండాలి" అని ఆయన స్పష్టం చేశారు.




# రెవెన్యూ కార్యాలయంలో భద్రతపై ప్రశ్నలు








**– రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలపై స్థానికుల ఆందోళన**

**– కార్యాలయ ప్రాంగణంలో మద్యం సీసాలు కనిపిస్తున్నాయని ఆరోపణలు**

**– వాచ్‌మెన్ల పర్యవేక్షణపై సందేహాలు**

ఆలూరు, జూన్ 16 (స్ఫూర్తి పత్రిక): ఆలూరు తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. కార్యాలయ ఆవరణలో కొందరు వ్యక్తులు ప్రవేశించి మద్యం సేవిస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. వేలాది మంది రైతులకు సంబంధించిన భూ రికార్డులు, రెవెన్యూ పత్రాలు, ఇతర కీలక ప్రభుత్వ దస్త్రాలు భద్రపరిచి ఉన్న కార్యాలయ ప్రాంగణంలో భద్రతా లోపాలు ఉండటం ఆందోళన కలిగిస్తోందని ప్రజలు అంటున్నారు. రాత్రి వేళల్లో కార్యాలయ ఆవరణలో మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు కనిపిస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి భద్రత కోసం వాచ్‌మెన్లు నియమించబడినప్పటికీ ఇలాంటి పరిస్థితులు ఎందుకు తలెత్తుతున్నాయనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి పూట పర్యవేక్షణ సక్రమంగా జరుగుతోందా లేదా అనే అంశంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల ఆస్తిగా భావించి వాటి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన కీలక పత్రాలు భద్రపరిచి ఉన్న ప్రదేశాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కార్యాలయ ప్రాంగణంలో సీసీ కెమెరాల పర్యవేక్షణను బలోపేతం చేయడంతో పాటు రాత్రి భద్రతా ఏర్పాట్లను సమీక్షించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఇది జ్యుడీషియల్ యారగన్సీ కాదా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపించే బిల్లులను ఆమోదించడానికి గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు ఉండాలా? వద్దా? అన్న విషయంలో గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పుతో తాత్కాలికంగా తెరపడింది. గవర్నర్లు, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించజాలదని చెబుతూనే... బిల్లుల ఆమోదంలో అసాధారణ జాప్యం జరిగినప్పుడు పరిమిత స్థాయిలో న్యాయస్థానం జోక్యం చేసుకోవచ్చునని తాజా తీర్పులో పేర్కొన్నారు. దీంతో కర్ర విరగలేదు-- పాము చావలేదు అన్నట్టుగా వ్యవహారం తయారైంది. బిల్లుల ఆమోదంలో కొంత మంది గవర్నర్లు రాజ్యాంగ స్ఫూర్తితో వ్యవహరించడం లేదన్న కారణంగా ఈ అంశంపై చాలాకాలంగా వివాదం నెలకొంది. రాష్ట్రాలలో స్వపక్షం అధికారంలో ఉన్నప్పుడు ఒకలా -- ప్రతిపక్షం అధికారంలో ఉన్నప్పుడు మరోలా గవర్నర్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శ ఎప్పటి నుంచో ఉంది. గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగమవుతోందని, ఆ వ్యవస్థను రద్దు చేయాలని కూడా ప్రతిపక్షాలు చాలా సందర్భాలలో డిమాండ్‌ను లేవనెత్తాయి. ఈ నేపథ్యంలోనే తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర గవర్నర్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దానిపై గవర్నర్లతోపాటు రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దీనిపై అభ్యంతరం తెలుపుతూ రాష్ట్రపతి కార్యాలయం 14 ప్రశ్నలను సుప్రీంకోర్టుకు సంధించింది. కేంద్రం కూడా గొంతు కలిపింది. ఫలితమే రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తాజా తీర్పు! మన న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో పరిణతి ప్రదర్శిస్తుండగా, మరికొన్ని సందర్భాలలో దూకుడుగా వ్యవహరిస్తోంది. కొన్ని కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలు 'జ్యుడీషియల్ యారగన్సీ'ని తలపిస్తున్నాయి. తాజా తీర్పుతో గవర్నర్లు--రాష్ట్రాలకు మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉంటాయి. ఏ విషయంలోనైనా 'గడువు' అనేది ఉండాలన్నది జనాభిప్రాయం. మనం రోగాలకు వాడే మందులకు కూడా గడువు ఉంటుంది కదా! కాలమాన పరిస్థితులను బట్టి ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయి. అలాంటప్పుడు వాటిని నిరవధికంగా పెండింగ్‌లో పెడితే ప్రజలకు ప్రయోజనం ఉండదు కదా! సరైన సమయంలో సరైన మందు వాడినప్పుడే రోగం నయమవుతుంది. రాజ్యాంగం ప్రకారం గవర్నర్లకు--రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేకపోవచ్చు. అలాగని ఎవరికి వారు చేతులు ముడుచుకొని ఉండిపోతే ప్రజా ప్రయోజనాలు ఏంకావాలి? రాజ్యాంగ వ్యవస్థలలో భాగమైన రాష్ట్రపతికి గడువు విధించే అధికారం న్యాయ వ్యవస్థకు లేని పక్షంలో... అదే రాజ్యాంగంలో మరో భాగమైన లెజిస్లేచర్ విషయంలో మరోరకంగా ఉత్తర్వు ఎలా ఇవ్వగలరు? తమకు అధికారం లేదని చెప్పడం వరకు ఆక్షేపణ ఉండదు కానీ, అదే సమయంలో ప్రస్తుత సమస్యను అధిగమించడానికి పార్లమెంటులో చట్టం చేయాలని లేదా రాజ్యాంగ సవరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనివల్ల బాధిత పక్షానికి ఎంతో కొంత ఉపశమనం లభించి ఉండేది. 'గడువు' అనేది ఒక అనివార్యంగా ఉండాలా? లేదా? అన్నది ఎప్పుడు తేలాలి? వాహనాల వినియోగానికి కూడా గడువు విధిస్తున్నాము కదా! కాలం చెల్లిన ఎన్నో చట్టాలను ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రద్దు చేసింది కదా! అదే విధంగా గవర్నర్లకు, రాష్ట్రపతికి గడువు విధిస్తూ చట్టం చేయవచ్చు కదా! ఈ విషయంలో సుప్రీంకోర్టు మౌనంగా ఉన్నందునే రాజకీయ పార్టీలు సహజంగానే ఆ అంశం జోలికి వెళ్లవు. ఇదే సుప్రీంకోర్టు కొద్ది రోజుల క్రితం పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడానికి తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు ఎలా విధించింది? స్పీకర్లు రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన వ్యవస్థలకు అధిపతులే కదా? గవర్నర్లు, ఆ మాటకొస్తే న్యాయమూర్తులకు జీతభత్యాలు చెల్లించాలన్నా అవే చట్టసభలు ఆమోదించాలి కదా! తెలంగాణ శాసనసభ స్పీకర్‌కు గడువు విధించడంతో అయిపోలేదు. ఈ అంశంపై విచారణకు వచ్చిన కోర్టు ధిక్కరణ పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు జ్యుడీషియల్ యారగన్సీని గుర్తుకు తెస్తున్నాయి. 'మా ఆదేశాలు అమలు చేస్తారా లేదా? కొత్త సంవత్సరం రోజున ఎక్కడ ఉండాలో... అంటే జైల్లో ఉంటారో బయట ఉంటారో తేల్చుకోండి' అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ఉద్దేశించి కఠినంగా వ్యాఖ్యానించింది. గవర్నర్‌కు గడువు విధించే అధికారం లేనప్పుడు లెజిస్లేచర్ అధిపతికి గడువు విధించడంతోపాటు కోర్టు ధిక్కారం కింద జైలుకు పంపే అధికారం న్యాయ వ్యవస్థకు ఉంటుందా? అన్న ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. వాస్తవానికి, ఫిరాయింపులకు పాల్పడిన వారిపై స్పీకర్లు ఫలానా గడువులోపే చర్య తీసుకోవాలని పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో లేదు. అలా చట్టంలో గడువు విధించకపోతే సదరు చట్టం చేసిన లక్ష్యం ఎలా నెరవేరుతుందని ప్రశ్నించాల్సిన సుప్రీంకోర్టు... ఇప్పుడు తెలంగాణ స్పీకర్‌కు తనకు తానుగా గడువు విధించింది. ఫిరాయింపులు, సభ్యుల రాజీనామాల విషయంలో సభాపతులు ఎడతెరిపిలేకుండా తాత్సారం చేస్తున్నారు. చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. సదరు లొసుగులను అధిగమించే చర్యలకు ఉపక్రమించాల్సిన సుప్రీంకోర్టు మౌనంగా ఎందుకు ఉంటోందో తెలియదు. ఫిరాయింపుల వ్యవహారం ప్రహసనంలా మారిందన్నది ప్రజాభిప్రాయం. చట్టం చేసిన లక్ష్యం నెరవేరాలంటే గడువు ఉండాలి. ఆ మేరకు పార్లమెంటుకు సర్వోన్నత న్యాయస్థానం సూచించి ఉండాల్సింది. అలా కాకుండా ఒక్కో కేసు విషయంలో ఒక్కోలా తీర్పులు ఇస్తూ పోతుండటం వల్ల న్యాయ వ్యవస్థపై గౌరవం తగ్గుతుంది. రాజ్యాంగం ప్రకారం చట్టసభల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రక్షణ ఉంటుంది. అయినప్పటికీ... చర్య తీసుకుంటారా? జైలుకు వెళ్లడానికి సిద్ధపడతారా? అని న్యాయస్థానం హూంకరించింది. ఇదొక రకంగా పరిధిని అతిక్రమించడమే. నిజంగా ఆ పరిస్థితే వస్తే తెలంగాణ శాసనసభ స్పీకర్‌ను జైలుకు పంపగలరా? అదే జరిగితే సదరు ఆదేశాలు ఇచ్చిన న్యాయమూర్తిపై శాసనసభ కూడా చర్యలకు ఉపక్రమిస్తే పరిస్థితి ఏమిటి? అందుకే రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన వ్యవస్థలు తమ పరిధులకు లోబడి హుందాగా వ్యవహరించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. ఎవరికి వారు తామే గొప్ప అనుకుంటే రాజ్యాంగపరమైన ప్రతిష్టంభన ఏర్పడదా? నాలుగు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి ప్రతిష్టంభనే ఏర్పడింది. రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థల మధ్య సున్నితమైన లక్ష్మణ రేఖ ఉంటుంది. రాజ్యాంగ నిర్మాతల అభిమతం అదే. అయితే, ఇటీవలి కాలంలో కేసుల విచారణ సందర్భంగా న్యాయ వ్యవస్థలోని కొందరు తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. చివరకు అవేమీ తీర్పులో భాగంగా ఉండవు. అయితే.. అలాంటి వ్యాఖ్యలు, అభిప్రాయాలు వెలువడినప్పుడు అవన్నీ న్యాయస్థానాల తీర్పులు, ఆదేశాలుగానే ప్రజలు పరిగణిస్తున్నారు. కోర్టు ధిక్కార కేసులలో కూడా అరుదైన సందర్భాలలో మాత్రమే సంబంధిత అధికారులను పిలిపించాలి కానీ, చీటికీ మాటికీ కాదని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ, ఆచరణలో మరోలా జరుగుతోంది. మిగతా వ్యవస్థలతో పోల్చితే సామాన్య ప్రజలు ఇప్పటికీ న్యాయస్థానాల మీదనే నమ్మకం ఎక్కువ పెట్టుకుంటున్నారు. అయితే, కొంతమంది న్యాయమూర్తులు కేసు మెరిట్స్‌తో సంబంధం లేకుండా వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించడం ఇప్పుడొక సమస్యగా మారుతోంది. దీనివల్ల న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో ప్రజల మన్ననలను పొందుతుండగా, మరికొన్ని సందర్భాలలో ఆత్మరక్షణలో పడుతోంది. ఇప్పుడు మళ్లీ గడువు విషయానికి వద్దాం! ఏ విషయంలో అయినా గడువు అనేది అవసరమని అందరూ అంగీకరిస్తున్నారు. 'గవర్నర్‌కు గడువు విధిస్తూ చట్టం చేయండి లేదా రాజ్యాంగాన్ని సవరించండి' అని పార్లమెంటును సర్వోన్నత న్యాయస్థానం చొరవ తీసుకుని కోరితే ప్రజలు కూడా హర్షిస్తారు కదా? పార్టీ ఫిరాయింపుల విషయంలో కూడా ఫలానా గడువులోగా చర్యలు తీసుకునేలా చట్టాన్ని సవరించాలని సూచిస్తే ఎవరు మాత్రం అభ్యంతరం చెబుతారు? ఇలాంటి విషయాలలో తమకు అధికారం లేదని న్యాయ వ్యవస్థ అభిప్రాయపడితే చేయగలిగిందేమీ లేదు. అలా అయితే కేసుల విచారణ సందర్భంగా చట్టం, రాజ్యాంగం సమ్మతించని వ్యాఖ్యలు, అభిప్రాయాలు ఎలా వెలిబుచ్చుతారు? అన్న ప్రశ్న వస్తోంది. దిక్కులేని వాడికి దేవుడే దిక్కు అంటారు. మిగతా వ్యవస్థల వద్ద న్యాయం జరగనప్పుడు ప్రజలు అంతిమంగా న్యాయ వ్యవస్థ తలుపునే తడతారు కదా! అధికారం ఉన్నా లేకపోయినా న్యాయ వ్యవస్థకు బాధ్యత ఉండకపోతుందా? ఫలానా సమస్యను అధిగమించడానికి చట్టాన్ని చేయవచ్చునని గతంలో కొన్ని సందర్భాలలో సూచించారు కదా? రాజకీయ పార్టీలు బడ్జెట్‌లో సింహభాగాన్ని ఓట్ల కొనుగోలు కోసం తాయిలాల కింద పంచిపెడుతున్న విషయంలో కూడా ఈ దేశ ప్రజలు న్యాయ వ్యవస్థపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. గడువు ఉన్నప్పుడే ఎవరైనా బాధ్యతగా వ్యవహరిస్తారు. రాజ్యాంగాన్ని ఎడాపెడా రాజకీయ అవసరాలకోసం సవరించిన ఈ దేశంలో గవర్నర్లయినా, స్పీకర్లయినా వారందరికీ గడువు విధిస్తూ సవరణ చేయలేమా? ఈ గడువు అనేది లేకపోతే వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోతుంది. న్యాయ వ్యవస్థకు కూడా ఇదే మాట వర్తిస్తుంది. న్యాయ స్థానాలలో కేసుల పరిష్కారం విషయంలో అంతులేని జాప్యం జరుగుతోంది. ఇందులో కొన్నింటి విషయంలో సహేతుక కారణాలు ఉండగా, చాలా సందర్భాలలో చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకొని నేరస్థులు చట్టంతో, న్యాయస్థానాలతో చెలగాటం ఆడుతున్నారు. వంద మంది నేరస్థులు తప్పించుకున్నా ఫర్వాలేదుగానీ ఒక్క అమాయకుడు శిక్షకు గురి కాకూడదన్న సూక్తి వినడానికి బాగానే ఉంటుంది. ఆచరణలోనే ఇది నవ్వులపాలవుతోంది. సాదాసీదా నేరస్థుల విషయంలో జాప్యం జరిగినా ఫర్వాలేదుగానీ రాజకీయాలలోకి వచ్చిన నిందితులు, నేరస్థుల విషయంలో అంతులేని జాప్యం జరిగితే సమాజం నష్టపోతుంది. కేసుల పరిష్కారంలో ఏళ్లూ పూళ్లూ పట్టడం వల్ల నిందితులు అధికారంలోకి కూడా వస్తున్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు తీసుకొనే చర్యలకు ఎవరు బాధ్యత వహిస్తారు? బహుశా ఈ కారణంగానే కాబోలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన కొందరు ఆర్థిక నేరాలు, క్రిమినల్ నేరాలతో సంబంధం ఉన్న ప్రజాప్రతినిధులపై కేసుల విచారణను ఏడాదిలోగా పూర్తి చేయాలని తీర్పు ఇచ్చారు. ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణకు గడువు ఉండాలనే కదా ఇటువంటి ఉత్తర్వులు ఇచ్చింది! అయితే, దురదృష్టవశాత్తు ఈ ఆదేశాలు ఏవీ అమలు కావడం లేదు. చట్టంలోని లొసుగులే అందుకు కారణమైతే వాటిని సవరించాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించలేదా? కాలానుగుణంగా ఎన్నో చట్టాలను సవరించుకున్నాం. కొత్త చట్టాలను చేసుకుంటున్నాం. ప్రజాప్రతినిధులపై విచారణ త్వరితగతిన పూర్తి కావాలన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా పనిచేసిన వారి ఆదేశాలకే దిక్కు లేకపోతే ఎలా? ఈ కారణంగా న్యాయ వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతినదా? తీవ్రమైన నేరాలు జరిగినప్పుడు ప్రజల్లో కలిగే ఆగ్రహావేశాలను చల్లార్చడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి సత్వరమే శిక్షలు పడేలా చేస్తున్నారు కదా? ప్రజాప్రతినిధులపై ఉన్న కేసులలో కూడా శీఘ్ర పరిష్కారం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఎందుకు ఏర్పాటు చేయకూడదు? ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విషయమే తీసుకుందాం. ఆయన దాదాపు పదమూడేళ్లుగా బెయిల్ మీదే ఉన్నారు. మధ్యలో ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన నిర్ణయాల వల్ల రాష్ట్రం నష్టపోయిందని భావించడం వల్లనే గత ఎన్నికల్లో ఆయనను ప్రజలు పదకొండు సీట్లకే పరిమితం చేశారు. ఆయనపై నమోదైన అవినీతి కేసులలో కనీసం విచారణ కూడా ప్రారంభం కాలేదు. గడువు లేకపోవడం వల్లనే కదా ఇలా జరుగుతోంది. విచారణ పూర్తి చేసి ఆయన నిర్దోషి అని తేల్చితే ఎవరికీ అభ్యంతరం ఉండదు కదా! పుష్కర కాలం దాటినా జగన్‌రెడ్డి ఆర్థిక నేరస్థుడో కాడో తేల్చుకోలేని స్థితిలో ప్రజలు ఉండటం ఏమిటి? ఆయన దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్లకు కూడా అతీగతీ లేదు. ఫలితంగా జగన్ వంటి వారు చట్టంతో చెలగాటమాడుతున్నారు. ఎట్టకేలకు ఆరేళ్ల తర్వాత జగన్‌రెడ్డి సీబీఐ కోర్టు ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా చోటుచేసుకున్న హైడ్రామా విషయం తర్వాత చర్చించుకుందాం! కోర్టు అనుమతితో విదేశాలకు వెళ్లిన జగన్‌రెడ్డి కోర్టుకు తెలిపిన ఫోన్ నంబర్లలో అందుబాటులో లేరని సీబీఐ న్యాయస్థానానికి ఫిర్యాదు చేసింది. దీనిపై ఆయనను ఈ నెల 20న కోర్టుకు హాజరు కావలసిందిగా సీబీఐ కోర్టు ఆదేశించింది. విధిలేని పరిస్థితిలో ఆయన కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోర్టులో జరిగింది తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. నిందితులు ఎవరైనా వారికోసం కేటాయించిన స్థానంలో న్యాయమూర్తి ఎదుట నిలబడి ఉండాలి.

## ఎగుమతి కోసం వాహనాలను తయారు చేసేందుకు ఫోర్డ్ తన తమిళనాడు ప్లాంట్‌ను తిరిగి తెరవనుంది




ఈ వారం ప్రారంభంలో సీఎం ఎం.కె.తో సహా తమిళనాడు ప్రభుత్వంతో పలుమార్లు సమావేశాలు జరిపిన నేపథ్యంలో కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. స్టాలిన్ అమెరికా పర్యటనలో ఉన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. ఈ వారం ప్రారంభంలో యునైటెడ్ స్టేట్స్‌లోని ఫోర్డ్ మోటార్స్ నుండి ఎగ్జిక్యూటివ్‌లతో చర్చ సందర్భంగా స్టాలిన్.చాలా కాలంగా ఎదురుచూస్తున్న చర్యలో, ఫోర్డ్ మోటార్ కంపెనీ తమిళనాడులో తయారీని పునఃప్రారంభించేందుకు ఆసక్తిని వ్యక్తం చేసింది. ఎగుమతి కోసం వాహనాల తయారీకి చెన్నై ప్లాంట్‌ను ఉపయోగించుకోవాలనే ఉద్దేశాన్ని వివరిస్తూ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి లెటర్ ఆఫ్ ఇంటెంట్ సమర్పించింది.ఫోర్డ్ నాయకత్వ బృందం మరియు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె మధ్య జరిగిన సమావేశం తరువాత ఈ ప్రకటన వెలువడింది. స్టాలిన్ అమెరికా పర్యటనలో ఉన్నారు. కంపెనీ ప్రతిష్ఠాత్మకమైన "ఫోర్డ్+ గ్రోత్ ప్లాన్"లో భాగంగా, గ్లోబల్ మార్కెట్ల కోసం తయారీపై దృష్టి పెట్టేందుకు ఈ వ్యూహాత్మక ఎత్తుగడ ఈ సదుపాయాన్ని పునర్నిర్మించడాన్ని చూస్తుంది. తయారీ స్వభావం మరియు ఇతర వివరాల గురించి తదుపరి సమాచారాన్ని త్వరలో వెల్లడిస్తామని కంపెనీ తెలిపింది.ఇదంతా ఎక్కడ మొదలైంది: ఫోర్డ్ మద్రాసులోకి ఎలా వెళ్లింది.దాదాపు మూడు సంవత్సరాల క్రితం, అమెరికన్ మేజర్ భారతదేశంలో వాహనాల ఉత్పత్తి స్వస్తి చేసుకుంటామని ప్రకటించారు.శుక్రవారం లింక్డిన్ పోస్ట్‌లో ఫోర్డ్ ఇంటర్నేషనల్ మార్కెట్స్ గ్రూప్ ప్రెసిడెంట్ కే హార్ట్ ఇలా వ్రాశారు: "ఈ రోజు మేము భారతదేశంలోని తమిళనాడు ప్రభుత్వానికి ఫోర్డ్‌ను వివరిస్తూ లెటర్ ఆఫ్ ఇంటెంట్ సమర్పించినట్లు ప్రకటిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను. మా చెన్నై ప్లాంట్‌ను ఎగుమతి కోసం తయారీకి ఉపయోగించుకోవాలనే ఉద్దేశం.స్టాలిన్‌తో గత వారం అమెరికా పర్యటన సందర్భంగా తమిళనాడు ప్రభుత్వంతో పలుమార్లు సమావేశాలు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె చెప్పారు. "మేము ప్లాంట్ కోసం వివిధ ఎంపికలను అన్వేషించినందున వారి కొనసాగుతున్న మద్దతును మేము అభినందిస్తున్నాము. కొత్త గ్లోబల్ మార్కెట్లకు సేవలందించేందుకు తమిళనాడులో అందుబాటులో ఉన్న ఉత్పాదక నైపుణ్యాన్ని ఉపయోగించుకోవాలని మేము భావిస్తున్నందున ఈ దశ భారతదేశం పట్ల మా కొనసాగుతున్న నిబద్ధతను నొక్కి చెబుతుంది.ఫోర్డ్ కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత భారతదేశంలోని మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ బిజినెస్ సిటీ చెన్నైలో ఎలా ఏర్పడింది.శ్రీమతి హార్ట్ కూడా ఇలా అన్నారు: "ప్రస్తుతానికి, ఈ నిర్ణయం చెన్నైలో పెరుగుతున్న మా ఉద్యోగుల సంఖ్యను పెంచుతుందని నేను సంతోషిస్తున్నాను.మా గ్లోబల్ ఫోర్డ్ బిజినెస్ సొల్యూషన్స్ బృందం ఇప్పటికే 12,000 కంటే ఎక్కువ బలంగా ఉంది మరియు రాబోయే కొద్ది సంవత్సరాల్లో దానిని మరో 2,500 నుండి 3,000 మంది టీమ్ సభ్యులకు పెంచాలని మేము ప్లాన్ చేస్తున్నాము. సనంద్‌లోని మా ఇంజిన్ తయారీ బృందం మరియు మా కొనసాగుతున్న కస్టమర్ మరియు డీలర్ సపోర్ట్ టీమ్‌తో మీరు దానిని జోడించినప్పుడు, భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఫోర్డ్ యొక్క రెండవ అతిపెద్ద ఉద్యోగుల స్థావరం.ఈ వారం ప్రారంభంలో,స్టాలిన్ యునైటెడ్ స్టేట్స్‌లో ఫోర్డ్ బృందాన్ని కలిసిన తర్వాత, %‰%లో పోస్ట్ చేసారు: "ఫోర్డ్ మోటార్స్ బృందంతో చాలా ఆకర్షణీయమైన చర్చ జరిగింది. తమిళనాడుతో ఫోర్డ్ మూడు దశాబ్దాల భాగస్వామ్యాన్ని పునరుద్ధరించే సాధ్యాసాధ్యాలను అన్వేషించాను, మళ్లీ తమిళనాడులో ప్రపంచానికి అందించడానికి.

## బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ?6,560 కోట్ల సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచిన గంటల తర్వాత పూర్తిగా బుక్ చేయబడింది

మాతృ బజాజ్ ఫైనాన్స్ ద్వారా ?3,560 కోట్ల వరకు ఈక్విటీ షేర్లు మరియు ?3,000 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ తాజా ఇష్యూ ఉంది.బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ యొక్క ?6,560 కోట్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్ సోమవారం (సెప్టెంబర్ 9, 2024) బిడ్డింగ్ ప్రారంభించిన కొన్ని గంటల్లోనే పూర్తిగా సబ్‌స్క్రైబ్ చేయబడింది మరియు 2 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌తో రోజు ముగిసింది.ఎన్ఎస్ఇ డేటా ప్రకారం 2.01 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను ప్రతిబింబిస్తూ ప్రారంభ వాటా విక్రయం ఆఫర్‌లో 72,75,75,756 షేర్లకు వ్యతిరేకంగా 1,46,58,24,030 షేర్లకు బిడ్లను అందుకుంది.నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోసం ఉద్దేశించిన భాగం 4.35 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందగా, రిటైల్ ఇండివిజువల్ ఇన్వెస్టర్ల కోటా 1.50 రెట్లు సబ్‌స్క్రయిబ్ చేయబడింది. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల వర్గం 1.07 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది.బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ యాంకర్ ఇన్వెస్టర్ల నుండి ?1,758 కోట్లు వసూలు చేసినట్లు శుక్రవారం తెలిపింది.ప్రారంభ వాటా విక్రయం సెప్టెంబర్ 11న ముగుస్తుంది.ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు ?66-70గా నిర్ణయించబడింది.మాతృ బజాజ్ ఫైనాన్స్ ద్వారా ?3,560 కోట్ల వరకు ఈక్విటీ షేర్లు మరియు ?3,000 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ఉంది.సెప్టెంబర్ 2025 నాటికి ఎగువ-స్థాయి నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలను స్టాక్ ఎక్స్ఛేంజీలలో జాబితా చేయాల్సిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా ఈ వాటా విక్రయం జరుగుతోంది.తాజా ఇష్యూ ద్వారా వచ్చే ఆదాయం భవిష్యత్ మూలధన అవసరాలను తీర్చడానికి కంపెనీ మూలధనాన్ని పెంచడానికి ఉపయోగించబడుతుంది.బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ అనేది సెప్టెంబర్ 2015 నుండి నేషనల్ హౌసింగ్ బ్యాంక్‌లో రిజిస్టర్ చేయబడిన నాన్-డిపాజిట్-టేకింగ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ. ఇది నివాస మరియు వాణిజ్య ఆస్తులను కొనుగోలు చేయడానికి మరియు పునరుద్ధరించడానికి ఆర్థిక పరిష్కారాలను అందిస్తుంది.ఇది భారతదేశంలోని "ఎగువ లేయర్" %చీదీఖీజ%గా గుర్తించబడింది మరియు వర్గీకరించబడింది మరియు దాని సమగ్ర తనఖా ఉత్పత్తులలో గృహ రుణాలు, ఆస్తిపై రుణాలు, లీజు అద్దె తగ్గింపు మరియు డెవలపర్ ఫైనాన్సింగ్ ఉన్నాయి.ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ మరియు ఇండియా షెల్టర్ ఫైనాన్స్ అనేవి రెండు హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు, ఇవి ఇటీవలి నెలల్లో స్టాక్ ఎక్స్ఛేంజీలలో జాబితా చేయబడ్డాయి.

## బహుళ అంచెల భద్రత మధ్య దోడాలో ప్రధాని మోదీ ప్రచారానికి రానున్నారు



ఎన్నికల ర్యాలీని శాంతియుతంగా మరియు సజావుగా నిర్వహించేందుకు దోడా మరియు కిష్త్వార్ జంట జిల్లాల అంతటా, ప్రత్యేకించి వేదిక చుట్టూ బహుళ అంచెల భద్రతను మోహరించారు.శనివారం (సెప్టెంబర్ 14, 2024) జమ్మూ కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య జరిగిన మెగా ర్యాలీలో ప్రసంగించడం ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ తన పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు.గత 42 ఏళ్లలో దోడాలో ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.తిరుగుబాటును అణిచివేసేందుకు బిజెపి చర్యలు తీసుకుంటుంది, సీనియర్ నాయకులను పోల్ కమిటీలకు నియమించింది.దోడా పట్టణంలోని స్టేడియంలో జరిగే ఎన్నికల ర్యాలీని శాంతియుతంగా మరియు సజావుగా నిర్వహించేందుకు దోడా మరియు కిష్త్వార్ జంట జిల్లాల అంతటా, ప్రత్యేకించి వేదిక చుట్టూ బహుళ అంచెల భద్రతను మోహరించారు."ప్రధాని మోడీ రేపు దోడాలో తన మొదటి ఎన్నికల సమావేశాన్ని నిర్వహించనున్నారు. 42 సంవత్సరాలలో ఏ ప్రధానమంత్రి దోడాకు మొదటిసారిగా సందర్శించడం ఇది ఒక ముఖ్యమైన సంఘటన. 1982లో దోడాలో చివరి ప్రధానమంత్రి పర్యటన జరిగింది" అని యూనియన్ తెలిపింది. బొగ్గు, గనుల శాఖ మంత్రి, జమ్మూకశ్మీర్‌కు బీజేపీ ఎన్నికల ఇంచార్జి జి కిషన్‌రెడ్డి శుక్రవారం సాంబాలో.మిస్టర్ మోడీ ర్యాలీ సెప్టెంబరు 18న చీనాబ్ వ్యాలీలోని మూడు జిల్లాల్లోని ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు - దోడా, కిష్త్వార్ మరియు రాంబన్‌లకు ఓటింగ్ జరగనున్న ప్రాంతంలోని తన కార్యకర్తలకు మరియు అభ్యర్థులకు ప్రోత్సాహాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది.అప్పటి నుండి, దోడా ప్రజలు ప్రధానిని చూడటానికి మరియు వినడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని చెప్పారు.ప్రధాని పర్యటన కేంద్రపాలిత ప్రాంతంలో పార్టీ అభ్యర్థులకు ఎన్నికల అవకాశాలను గణనీయంగా పెంచుతుందని బీజేపీ నేతలు భావిస్తున్నారు.జమ్మూ డివిజన్‌లోని మొత్తం 43 అసెంబ్లీ స్థానాల్లో పార్టీ పోటీ చేస్తోంది.

## 'ఆరోపణలన్నీ తప్పుడు, దురుద్దేశపూరితమైనవి మరియు ప్రేరేపించబడినవి'



ఐటీ రిటర్న్స్‌లో పారదర్శకంగా ప్రతిబింబించే వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి తప్పుడు కథనాన్ని సృష్టించారని సెబీ చీఫ్ మరియు జీవిత భాగస్వామి చెప్పారు.రిటర్న్‌ల ఆధారంగా ఛార్జీలు ఉన్నాయని, అందులో 'అన్ని విషయాలు పూర్తిగా వెల్లడించబడ్డాయి' అని బుచ్స్ చెప్పారు.ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ మాధబి పూరి బుచ్ మరియు ఆమె జీవిత భాగస్వామి ధవల్ బుచ్, ఆసక్తి విరుద్ధమైన ఆరోపణలను ఎదుర్కొంటున్నారు, వారి వ్యక్తిగత సామర్థ్యంపై శుక్రవారం (సెప్టెంబర్ 13, 2024) విడుదల చేసిన తాజా ప్రకటనలో అన్ని ఆరోపణలను తిరస్కరించారు.కాంగ్రెస్ మరియు ఇతర నివేదికలు పేర్కొన్న కంపెనీలు మిస్టర్ బుచ్ యొక్క క్లయింట్లు%రి% జారీ చేసిన ప్రకటనలతో పాటు అన్ని నిర్దిష్ట ఆరోపణలకు పాయింట్ బై పాయింట్ ఖండనను జారీ చేస్తూ, "చేయబడిన ఆరోపణలన్నీ తప్పు, తప్పు, హానికరమైనవి మరియు ప్రేరేపించబడినవి" అని ఆ జంట నొక్కి చెప్పారు."ఆరోపణలు మా ఆదాయపు పన్ను రిటర్న్‌లపై ఆధారపడి ఉన్నాయి. మరో మాటలో చెప్పాలంటే, ఈ విషయాలన్నీ మా ఆదాయపు పన్ను రిటర్న్‌లలో ఒక భాగం, ఇందులో ఈ విషయాలన్నీ పూర్తిగా వెల్లడించబడ్డాయి మరియు పన్నులు సక్రమంగా చెల్లించబడ్డాయి, "అని వారు చెప్పారు."ఆశ్చర్యకరంగా, మా ఆదాయపు పన్ను రిటర్న్‌లు మోసపూరిత మార్గాలను అనుసరించడం ద్వారా మరియు చట్టవిరుద్ధంగా పొందబడ్డాయి. ఇది మన గోప్యత హక్కు (ఇది ప్రాథమిక హక్కు) మాత్రమే కాకుండా ఆదాయపు పన్ను చట్టాన్ని కూడా ఉల్లంఘించడమే" అని వారు నొక్కి చెప్పారు.తమ ఆదాయపు పన్ను రిటర్న్స్‌లో పారదర్శకంగా ప్రతిబింబించే వాస్తవాలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి తప్పుడు కథనాన్ని సృష్టించారని అన్నారు.సెబీ చీఫ్ మధాబీ బుచ్ సంభావ్య నిబంధనల ఉల్లంఘనలో ఆదాయాన్ని ఆర్జించారని పత్రాలు చూపిస్తున్నాయి.గ్రూప్ నుంచి రిటైర్ అయిన తర్వాత సెబీ చీఫ్‌కు జీతం చెల్లించారనే ఆరోపణలను ఐసీఐసీఐ బ్యాంక్ ఖండించింది.రిటైరల్ ప్రయోజనాలు ఫ్రీక్వెన్సీ మరియు మొత్తంలో ఎందుకు ఏకరీతిగా ఉండవు అని ప్రశ్నిస్తూ, మాధబి పూరీ బుచ్‌పై ఐసిఐసిఐ బ్యాంక్ ప్రకటనను కాంగ్రెస్ ప్రశ్నించింది."ఇంకా, కాల వ్యవధిలో తప్పుడు కథనాన్ని సృష్టించే పద్ధతిని అనుసరిస్తే, కుండ ఉడకబెట్టడం కోసమే ఆరోపణలు విడతల వారీగా చేస్తున్నట్లు కనిపిస్తోంది" అని వారు చెప్పారు.వాస్తవాలను వక్రీకరించి వ్యక్తులు మరియు సంస్థలను కించపరచడం కంటే సత్యాన్ని చేరుకోవడమే లక్ష్యమని పేర్కొంటూ, అన్ని ఆరోపణలను బహిరంగంగా, ఒకేసారి ఎందుకు బయటకు తీసుకురాలేరని వారు ఆశ్చర్యపోతున్నారని అన్నారు."అప్పుడు మేము అన్ని వాస్తవాలను ఒకేసారి ఇచ్చాము. అయితే, ఈ తప్పుడు కథనం ఏదైనా ఇతర లక్ష్యాన్ని సాధించడానికి ప్రేరేపించబడితే, భవిష్యత్తులో విడతల వారీగా మరిన్ని ఆరోపణలు వచ్చే అవకాశాన్ని తోసిపుచ్చలేము, "అని వారు చెప్పారు.తాము నిటారుగా మరియు నిజాయితీగా ఉన్న నిపుణులు మరియు పారదర్శకత మరియు గౌరవప్రదంగా తమ వృత్తిపరమైన జీవితాలను నడిపించామని, "కళంకమైన రికార్డును సంపాదించడం" అని నొక్కిచెప్పిన వారు, వాస్తవాలను వక్రీకరించడానికి మరియు వక్రీకరించడానికి స్పష్టమైన నమూనా ఉద్భవించడాన్ని ప్రతి ఒక్కరూ చూడగలరని వారు చెప్పారు. "భవిష్యత్తులో కూడా అటువంటి ప్రేరేపిత ఆరోపణలన్నింటిని కూల్చివేయగలము, అదే సమయంలో మేము సూచించిన విధంగా తగిన చట్టపరమైన పరిష్కారాలను తీసుకునే హక్కును కలిగి ఉంటుంది.""ఇప్పటివరకు, ప్రతిసారీ కొత్త అబద్ధాలతో ఆరోపణలు చేస్తున్నారు, విడతల వారీగా, వాస్తవాలను వక్రీకరించడం, తప్పుడు కథనాన్ని నిర్మించడం కోసం మళ్లీ మళ్లీ తప్పుడు ఆరోపణలు చేయడం మాత్రమే ఉద్దేశ్యమని స్పష్టం చేస్తుంది. స్పష్టంగా, సత్యాన్ని చేరుకోవడం లక్ష్యం కాదు, "అని వారు చెప్పారు.అనుబంధ సంస్థకు సంబంధించిన అద్దె ఆదాయ విషయంపై వారు ఇలా అన్నారు, "ఆస్తి సాధారణ కోర్సులో లీజుకు ఇవ్వబడింది. తదనంతరం తేలినట్లుగా, లీజుదారుడు విచారణలో ఉన్న లిస్టెడ్ కంపెనీ అయిన వోక్‌హార్డ్‌కు సహచరుడు."వోకార్డ్‌కు సంబంధించిన ఎలాంటి ఫైల్‌లతో మాదాబీ డీల్ చేయలేదు. వందల కొద్దీ పరిశోధనలు, వేలకొద్దీ నిఘా హెచ్చరికలు, వందలకొద్దీ అనుమతులు మరియు వందలకొద్దీ ఆర్డర్‌లతో కూడిన సెబీ బాధ్యతల యొక్క ఆల్-ఇండియా చెల్లింపుల దృష్ట్యా, చైర్‌పర్సన్‌కు సాధారణంగా నిర్దిష్ట కేసుల గురించి కూడా తెలియదు, ఎందుకంటే అవి సాధారణ కోర్సులో నిర్వహించబడతాయి. ఎల్లప్పుడూ అమలులో ఉన్న అధికారాల ప్రతినిధి బృందం ప్రకారం ఇతర నియమించబడిన అధికారులచే" అని వారు చెప్పారు."ఈ సందర్భంలో, సంఘర్షణకు సంబంధించిన ఆరోపణ కూడా పరువు నష్టం కలిగించేది, తప్పుడు మరియు విసుగు పుట్టించేది మాత్రమే కాదు, స్పష్టంగా హానికరమైనది మరియు ప్రేరేపించబడినది. సెబీ చైర్‌పర్సన్ మధబి పూరీ బుచ్‌పై కాంగ్రెస్ ఆరోపణలతో హిండెన్‌బర్గ్ చేరారు.స్పష్టమైన మరియు బాగా నిర్వచించబడిన అధికారాల ప్రతినిధి బృందం క్రింద పనిచేస్తుంది, దర్యాప్తులు స్థాపించబడిన విధానాలకు అనుగుణంగా నిర్వహించబడుతున్నాయని నిర్ధారిస్తుంది, "అని వారు ప్రకటనలో తెలిపారు."పరిశోధనల కోసం, చీఫ్ జనరల్ మేనేజర్‌లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు లేదా హోల్-టైమ్ మెంబర్‌లు వంటి సీనియర్ అధికారులకు వివిధ అధికారాలు ఉంటాయి. దీని ప్రకారం, చైర్‌పర్సన్‌కు ఎటువంటి విచారణ ఫైళ్లు వెళ్లవు, "అని వారు చెప్పారు."క్వెస్ట్‌లో ఉన్న ఆస్తి కోసం అద్దె ఒప్పందం హైలైట్ చేయబడింది.అయాన్ ప్రామాణిక మార్కెట్ పద్ధతులకు అనుగుణంగా ముగించబడింది మరియు మాధబి మరియు ధవల్ సంయుక్తంగా కలిగి ఉన్న ఈ ఆస్తి లీజుకు ఇవ్వబడింది మరియు దాని నుండి అద్దె ప్రకటించబడింది మరియు తదనుగుణంగా పన్ను చెల్లించబడుతుంది, "అని వారు జోడించారు."ఒక సాధారణ ఇంటర్నెట్ శోధన మరియు విశ్లేషణ ఆస్తి నుండి వచ్చే అద్దె ఆదాయం పూర్తిగా మార్కెట్ రేట్లకు అనుగుణంగా ఉందని చూపిస్తుంది. అద్దె రేట్లు "ఆఫ్ మార్కెట్" అనే వాదన చాలా తప్పు," అని వారు ఇంకా చెప్పారు.


## అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఉల్లిపై ఎగుమతి సుంకాన్ని 20 శాతానికి తగ్గించింది



వాణిజ్య మంత్రిత్వ శాఖ విదేశీ ఉల్లి రవాణాను అనుమతించడానికి టన్నుకు 550 కనీస ఎగుమతి ధర షరతును రద్దు చేసిన కొన్ని గంటల తర్వాత సుంకం తగ్గింపు వచ్చింది.మహారాష్ట్రలోని షోలాపూర్‌లోని ఏపీఎంసీ మార్కెట్‌లో ఉల్లిని క్రమబద్ధీకరిస్తున్న కార్మికులు.%ఉల్లిపాయ ఎగుమతులను నిషేధించిన దాదాపు పది నెలల తర్వాత, కేంద్రం శుక్రవారం (సెప్టెంబర్ 13, 2024) మెట్రిక్ టన్నుకు 550 కనీస ఎగుమతి ధర (%వీజ్రా%) ఆదేశాన్ని రద్దు చేసింది మరియు మేలో ఉల్లిపాయల ఎగుమతులపై విధించిన 40% ఎగుమతి సుంకాన్ని సగానికి తగ్గించింది. దేశంలోనే అతిపెద్ద ఉల్లిని ఉత్పత్తి చేసే మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ వైఖరిలో మార్పు వచ్చింది.బలహీనమైన రుతుపవనాల తర్వాత దేశీయ కొరతకు భయపడి గత డిసెంబర్‌లో రాజకీయంగా సున్నితమైన వంటగది ప్రధానమైన ఎగుమతిని ప్రభుత్వం నిషేధించింది. మార్చిలో, కొన్ని దేశాల నుండి దౌత్యపరమైన అభ్యర్థనల ఆధారంగా కొన్ని సరుకులను అనుమతించినప్పటికీ, తదుపరి ఆదేశాల వరకు నిషేధం పొడిగించబడింది.అధిక అంతర్జాతీయ ధరలు మరియు డిమాండ్‌తో ఈ పొడిగింపు అడ్డంకులు ఏకీభవించడంతో ఉల్లి రైతులు నిశ్చేష్టులయ్యారు. మేలో, మహారాష్ట్రలోని ఉల్లి వ్యవసాయ కేంద్రాలలో లోక్‌సభ ఎన్నికలకు ముందు, ఉల్లి ఎగుమతులు 40% ఎగుమతి సుంకం మరియు టన్నుకు వి550 షరతులతో ఉన్నప్పటికీ, 'నిషిద్ధ' నుండి 'ఉచిత' కేటగిరీకి మార్చబడ్డాయి.శుక్రవారం, వాణిజ్య మంత్రిత్వ శాఖ షరతును తీసివేసేందుకు నోటిఫై చేసింది, ఆ తర్వాత కొన్ని గంటల్లోనే ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉల్లిపాయలపై ఎగుమతి సుంకాన్ని 40% నుండి 20%కి తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలి నెలల్లో భారతీయ వినియోగదారులకు ఉల్లిపాయల ధరలు బాగా పెరిగినప్పటికీ అడ్డాలను ఎత్తివేయడం జరిగింది - జూలైలో టోకు ధరలు 88.8% పెరిగాయి, ఆగస్టులో రిటైల్ ధరలు 50% పైగా పెరిగాయి.గత అక్టోబర్‌లో బాస్మతి బియ్యం ఎగుమతులపై విధించిన అదే విధమైన %వీజ్రా%, టన్నుకు %వి%950, వాణిజ్య శాఖ జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వు ద్వారా కూడా రద్దు చేయబడింది. అయితే, శుక్రవారం కూడా జారీ చేయబడిన ఉత్తర్వు, బాస్మతి బియ్యం ఎగుమతుల కోసం "ఏదైనా వాస్తవిక ధరల కోసం" ఎగుమతి ఒప్పందాలను నిశితంగా పర్యవేక్షించాలని వ్యవసాయ మరియు ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ని ఆదేశించింది.ఇంతలో, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించే లక్ష్యంతో మరో డిసెంబర్ 2023 నిర్ణయం - ఎటువంటి షరతులు లేకుండా పసుపు బఠానీల సుంకం-రహిత దిగుమతులను అనుమతించడం - ప్రస్తుత అక్టోబర్ 31 సూర్యాస్తమయం తేదీ నుండి డిసెంబర్ 31, 2024 వరకు నాల్గవసారి పొడిగించబడింది. ఇది నడపబడి ఉండవచ్చు ఆగస్ట్‌కు సంబంధించిన తాజా వినియోగదారుల ధరల సూచిక డేటా ప్రకారం, పప్పుల ద్రవ్యోల్బణం 13.6% వద్ద వస్తోంది ు వరుసగా 15వ నెలలో 10% మార్కు కంటే ఎక్కువ.

## సిబ్బంది కొరతపై రైల్వే బోర్డు చైర్మన్ ధ్వజమెత్తారు

**ఇటీవలి కాలంలో రైల్వే నెట్‌వర్క్‌లో బహుళ మరణాలకు కారణమైన పెద్ద రైలు ప్రమాదాల శ్రేణి నేపథ్యంలో ఈ ప్రతిపాదన వచ్చింది.**



రైల్వే బోర్డు చైర్మన్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజుల తర్వాత, సతీష్ కుమార్, భారతీయ రైల్వేలో మానవ వనరుల కొరత యొక్క క్లిష్టమైన సమస్య గురించి ఆందోళన వ్యక్తం చేశారు మరియు రైళ్లను సురక్షితంగా నడిపేందుకు "అత్యవసరంగా" అదనపు సిబ్బందిని కోరారు.ఆర్థిక మంత్రిత్వ శాఖకు రాసిన లేఖలో, రైల్వే అవస్థాపనలో విపరీతమైన వృద్ధిని, ముఖ్యంగా కొత్త లైన్లు మరియు రైళ్ల పెరుగుదలను శ్రీ కుమార్ హైలైట్ చేశారు మరియు కొత్త పోస్టుల సృష్టి ఆవశ్యకతను నొక్కి చెప్పారు."వివిధ ప్రాజెక్టుల సమర్థవంతమైన పర్యవేక్షణ మరియు అమలు, కొత్త ఆస్తుల నిర్వహణ మరియు రైళ్ల సజావుగా మరియు సురక్షితమైన నిర్వహణ కోసం, భారతీయ రైల్వేలలో అదనపు మానవశక్తి అవసరం" అని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది కొరత కారణంగా లోకో పైలట్లు భద్రతా సమస్యలను ధ్వజమెత్తారు.గత రెండు సంవత్సరాలుగా రైల్వే నెట్‌వర్క్‌లో అనేక మరణాలు సంభవించిన పెద్ద ప్రమాదాల శ్రేణి నేపథ్యంలో శ్రీ కుమార్ ఆందోళనలు జరిగాయి. వివిధ విభాగాలలో పెద్ద సంఖ్యలో ఖాళీలను భర్తీ చేయడం, ముఖ్యంగా భద్రతకు సంబంధించిన పాత్రలలో, కార్మిక సంఘాల చిరకాల డిమాండ్.కొత్త పోస్టులను సృష్టించాలంటే వ్యయ శాఖ ఆమోదం అవసరమని, రైల్వేలు మూలధన వ్యయం గణనీయంగా పెరగడాన్ని గమనించి - 2019-20లో ?1.48 లక్షల కోట్ల నుండి 2023-24 నాటికి ?2.62 లక్షల కోట్లకు పెరిగింది. ఈ పెరిగిన వ్యయం ఆస్తులలో గణనీయమైన పెరుగుదలకు దారితీసింది, నమ్మకమైన మరియు సురక్షితమైన రైలు కార్యకలాపాలకు తగిన మానవశక్తి అవసరం.2030లో నిర్దేశించబడిన ప్రతిష్టాత్మక లక్ష్యాలను చేరుకోవడానికి, మరిన్ని రైళ్లను నడపవలసి ఉంటుంది, దీనికి రైలు కార్యకలాపాలు మరియు అవస్థాపన నిర్వహణ రెండింటికీ అదనపు సిబ్బంది అవసరం. రైల్వేలో కొత్త ఆస్తులు మరియు మార్గాలను సృష్టించడం మరియు విస్తరించడం కూడా రైల్వే సేఫ్టీ కమిషనర్ ద్వారా క్లియరెన్స్ కోసం అన్ని భద్రతా పారామితులకు కట్టుబడి ఉండటం అవసరం.రైలు కార్యకలాపాలలో భద్రతా నిబంధనలను పాటించడం చాలా ముఖ్యమైనది కాబట్టి, ట్రాక్‌లు, వంతెనలు, లోకోమోటివ్‌లు, కోచ్‌లు, వ్యాగన్‌లు మరియు సిగ్నలింగ్ పరికరాల నిర్వహణ వంటి క్లిష్టమైన కార్యకలాపాలను అవుట్‌సోర్సింగ్ చేయడం సాధ్యం కాదు.అందువల్ల, అవసరమైన భద్రతా కేటగిరీలలో నాన్-గెజిటెడ్ పోస్టులను సృష్టించేందుకు రైల్వే మంత్రిత్వ శాఖకు అధికారం ఇవ్వాల్సిన అవసరాన్ని శ్రీ కుమార్ నొక్కి చెప్పారు.మరింత మానవశక్తి యొక్క తక్షణ అవసరాన్ని నొక్కి చెబుతూ, లోకోమోటివ్‌ల సంఖ్య మార్చి 2019లో 11,739 నుండి మార్చి 2024 నాటికి 15,564కి పెరిగింది, ఇది 59.86% పెరిగింది. ఈ పెరుగుదలతో పాటు లోకో షెడ్‌లు, వర్క్‌షాప్‌లు మరియు రన్నింగ్ రూమ్‌లు (రైలు సిబ్బందికి విశ్రాంతి గృహాలు) సంఖ్య పెరగడం జరిగింది. ఈ లోకోమోటివ్‌లను ప్యాసింజర్ మరియు ఫ్రైట్ రైళ్లకు నడపడానికి మరియు స్థాపించబడిన ప్రమాణాల ప్రకారం అనుబంధ ఆస్తులను నిర్వహించడానికి అదనపు మానవశక్తి అవసరం.ప్రయాణీకుల సౌకర్యాలకు సంబంధించి, మార్చి 2019లో ఎస్కలేటర్ల సంఖ్య 656 నుండి మార్చి 2024లో 1,436కి పెరిగింది మరియు లిఫ్ట్‌ల సంఖ్య 196% పెరిగింది. గతంలో 35,488 కిలోమీటర్లతో పోలిస్తే 63,456 కిలోమీటర్ల మార్గంలో విద్యుదీకరణ పూర్తయింది. ఆదాయం విషయంలో, భారతీయ రైల్వేలు 2019-20 మరియు 2023-24 మధ్య ప్రయాణీకుల ఆదాయాలలో 40% మరియు సరుకు రవాణాలో 31.40% పెరుగుదలను నమోదు చేశాయని ఆయన చెప్పారు.

## పోర్ట్ బ్లెయిర్ పేరును శ్రీ విజయ పురంగా మారుస్తామని అమిత్ షా అన్నారు



పోర్ట్ బ్లెయిర్ యొక్క వైమానిక దృశ్యం. పోర్ట్ బ్లెయిర్ పేరును శ్రీ విజయ పురంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం (సెప్టెంబర్ 13, 2024) పోర్ట్ బ్లెయిర్ పేరును శ్రీ విజయ పురంగా మారుస్తున్నట్లు ప్రకటించారు.ఒక పోస్ట్‌లో, షా ఇలా అన్నారు, "దేశాన్ని వలసవాద ముద్రల నుండి విముక్తి చేయడానికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జీ యొక్క దార్శనికతతో స్ఫూర్తి పొంది, ఈ రోజు మనం పోర్ట్ బ్లెయిర్‌ను 'శ్రీ విజయ పురం'గా మార్చాలని నిర్ణయించుకున్నాము." 'మునుపటి పేరుకు వలస వారసత్వం ఉన్నప్పటికీ, శ్రీ విజయ పురం మన స్వాతంత్ర్య పోరాటంలో సాధించిన విజయానికి మరియు దీవుల ప్రత్యేక పాత్రకు ప్రతీకగా నిలుస్తుంది" అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. "మన స్వాతంత్ర్య పోరాటంలో మరియు చరిత్రలో అండమాన్ మరియు నికోబార్ దీవులకు అసమానమైన స్థానం ఉంది. ఒకప్పుడు చోళ సామ్రాజ్యానికి నౌకాదళ స్థావరంగా పనిచేసిన ద్వీప భూభాగం నేడు మన వ్యూహాత్మక మరియు అభివృద్ధి ఆకాంక్షలకు కీలకమైన స్థావరంగా మారింది.కేంద్ర పాలిత ప్రాంతం అయినందున, అండమాన్ మరియు నికోబార్ దీవులు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ యొక్క ప్రత్యక్ష పరిపాలనా నియంత్రణలోకి వస్తాయి."నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీ మన తిరంగ యొక్క మొదటి ఆవిష్కరణకు ఆతిథ్యమిచ్చిన ప్రదేశం మరియు వీర్ సావర్కర్ జీ మరియు ఇతర స్వాతంత్ర్య సమరయోధులు స్వతంత్ర దేశం కోసం పోరాడిన సెల్యులార్ జైలు కూడా ఇదే" అని షా పోస్ట్‌లో పేర్కొన్నారు. అండమాన్ 836 ద్వీపాలు, ద్వీపాలు మరియు రాళ్ల చుట్టూ విస్తరించి ఉన్న సహజమైన సహజ సౌందర్యం, గొప్ప సముద్ర జీవులు, వృక్షజాలం మరియు జంతుజాలానికి ప్రసిద్ధి చెందింది.భౌగోళికంగా భారత ప్రధాన భూభాగానికి తూర్పున ఉన్న ఈ ద్వీపసమూహం బంగాళాఖాతంలో అద్భుతమైన ఒంటరిగా తేలుతుంది. ఒకప్పుడు మయన్మార్ నుండి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్న కొండ శ్రేణి, ఈ సుందరమైన ద్వీపాలు మరియు ద్వీపాలు దట్టమైన వర్షాధార, తడి మరియు సతత హరిత అడవులు మరియు అంతులేని రకాల అన్యదేశ వృక్షజాలం మరియు జంతుజాలంతో కప్పబడి ఉంటాయి.ఈ ద్వీపాలలో ఎక్కువ భాగం (550) అండమాన్ సమూహంలో ఉన్నాయి, వీటిలో 28 జనావాసాలు ఉన్నాయి. చిన్న నికోబార్‌లు దాదాపు 22 ప్రధాన ద్వీపాలను (10 జనావాసాలు) కలిగి ఉన్నాయి. కేంద్రపాలిత ప్రాంత పర్యాటక శాఖ ప్రకారం, అండమాన్ మరియు నికోబార్‌లు 150 కిలోమీటర్ల వెడల్పు ఉన్న టెన్ డిగ్రీ ఛానల్ ద్వారా వేరు చేయబడ్డాయి.ఈ ద్వీపసమూహంలో కనీసం కొన్ని వేల సంవత్సరాలుగా నివాసం ఉంది.ప్రారంభ పురావస్తు ఆధారాలు సుమారు 2,200 సంవత్సరాల క్రితం ఉన్నాయి. అయితే, పర్యాటక శాఖ ప్రకారం, జన్యు, సాంస్కృతిక మరియు భాషాపరమైన ఐసోలేషన్ అధ్యయనాల నుండి వచ్చిన సూచనల ప్రకారం, 30,000 నుండి 60,000 సంవత్సరాల క్రితం వరకు, మధ్య పాతరాతి యుగంలో నివాసం ఉన్నట్లు సూచిస్తున్నాయి. అండమాన్ దీవులలో, వివిధ అండమానీస్ ప్రజలు విభిన్న భాషా, సాంస్కృతిక మరియు ప్రాదేశిక సమూహాలుగా విభిన్నంగా ఉండటం ద్వారా తమ వేరు వేరు ఉనికిని కొనసాగించారు.1850వ దశకంలో, అండమాన్‌లోని ఆదివాసీలు మొదట బాహ్య ప్రపంచంతో పరిచయం కలిగి ఉన్నారు. స్థానిక ప్రజలు గ్రేట్ అండమానీస్, వీరు సమిష్టిగా కనీసం 10 విభిన్న ఉప సమూహాలు మరియు భాషలకు ప్రాతినిధ్యం వహిస్తారు.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com